# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



మంగళవారం ఫిబ్రవరి 20 2024 పేజీలు : 8




## మందుబాబులకు అడ్డాగా..
## సచివాలయం-1

- కోట సచివాలయం ఆవరణలో రోజూ మందుబాబుల సిట్టింగ్

2

- తిరుపతి జిల్లా కోట నడిబొడ్డున జనావాసాల మధ్య కోట గ్రామ సచివాలయం




# ఏపిలో టీడీపీ-జనసేన కూటమి...
# గెలుపు ఖాయం

### తిరుపతిలో నటుడు సుమన్ జోస్యం

- తన రాజకీయ గురువు చంద్రబాబు
- వైసీపీ ఆహ్వానాన్ని తిరస్కరించా
- తమిళ నటుడు విజయ్ పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నా : నటుడు సుమన్

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన గెలుపు ఖాయమైపోయిందని ప్రముఖ నటుడు సుమన్ జోస్యం చెప్పారు. సీట్ల సర్దుబాటు సక్రమంగా జరిగితే ఈ కూటమికి తిరుగులేదన్నారు. చంద్రబాబు పరిపాలన బాగా తెలిసిన వ్యక్తి అని ఏపీ ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. సుమన్ వ్యాఖ్యలపై వైసీపీ నేతలు అయోమయంలో పడిపోయారు.

తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

# నేను లోకల్

## పదవికి రాజీనామాచేసి రా..
# తాడోపేడో తేల్చుకుందాం

WE WANT CBN



- మీలాంటి వాళ్ళు గూడూరు కివస్తుంటారు.. పోతుంటారు బట్ పాశం సునీల్ ఇక్కడ లోకల్
- మీలాంటి వాళ్లను నమ్మే పరిస్థితులు ప్రజలు లేరు
- గూడూరు ప్రజలుస్థానికులకే పట్టం కడుతారు
- వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం..

" ఏ పల్లెనడిగినా టీడీపీ అభివృద్ధిని చెబుతుంది బాబు షూరిటీ..

- భవిష్యత్తుకు గ్యారెంటీలో టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్
- అభివృద్ధి పేరుతో ప్రజాదనాన్ని దోచుకుంటున్నారు.
- 2024 చంద్రబాబు సీఎం కావడం ఖాయం
- ఓడినా గెలిచినా కట్టె కాలే వరకూ గూడూరులోనే ఉంటూ

2



అవ్వతో ముచ్చటిస్తున్న పాశం

ప్రజాప్రశ్న మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

## అదనపు కమిషనర్ శర్మద

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ స్పందన వేదికలో అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. స్పందన పరిష్కారాలపై ప్రతీ శుక్రవారం సమగ్ర నివేదికను అందించాలని సూచించారు. విభాగాల వారీగా రెవెన్యూ −4, ఇంజనీరింగ్ − 9, ప్లానింగ్ − 6, హౌసింగ్ − 5, హెల్త్ − 2 మొత్తం 26 వినతులను స్పందనలో అందుకున్నారు. అందుకున్న వినతులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, మేనేజర్, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏపీలో టీడీపీ-జనసేన కూటమి గెలుపు ఖాయం



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన గెలుపు ఖాయమైపోయిందని ప్రముఖ నటుడు సుమన్ జోస్యం చెప్పారు. సీట్ల సర్దుబాటు సక్రమంగా జరిగితే ఈ కూటమికి తిరుగులేదన్నారు. చంద్రబాబు పరిపాలన బాగా తెలిసిన వ్యక్తి అని ఏపీ ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. సుమన్ వ్యాఖ్యలపై వైసీపీ నేతలు అయోమయంలో పడిపోయారు. ఇటీవల పలుమార్లు జగన్ పాలన, సంక్షేమ కార్యక్రమాలను సుమన్ మెచ్చుకున్నారు. ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును పొగడటం చూసి ఖంగుతిన్నారు. పైగా ఆయన్ను రాజమండ్రి నుంచి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగాలని సంప్రదించగా ఇప్పటికిప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు ఆయన తెలియజేశారు.

### కూటమి గెలుపు ఖాయం

తెలుగుదేశం− జనసేన కూటమికి తిరుగులేదని.. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీల అభ్యర్థులు విజయం ఖాయమని ప్రముఖ నటుడు సుమన్ అన్నారు. రాజకీయాల్లో చంద్రబాబు తనకు గురవని ఆయన పరిపాలన బాగా తెలిసిన వ్యక్తని సుమన్ కొనియాడారు. సోమవారం తిరుపతి తాతయ్యగుంటలోని గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీట్ల సర్దుబాటు సక్రమంగా జరిగితే తెలుగుదేశం−జనసేన గెలుపు ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రలోభాలకు గురికావొద్దని సూచించారు. మద్యం, డబ్బులు లొంగిపోకుండా తమ జీవితాలను బాగుచేసే పార్టీకి ఓటు వేయాలని సూచించారు. ముఖ్యంగా యువత ఆలోచించి ఓటు వేయాలని, ఓటు వేసే ముందు తమ భవిష్యత్ ను ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని హెచ్చరించారు. ఓటు ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకున్నప్పుడే జీవితాలు మారిపోతాయని హితవు పలికారు. అలాకాకుండా తాత్కాలిక ఆనందం కోసం ప్రలోభాలకు లొంగిపోతే జీవితాలను తాకట్టు పెట్టినట్లేనని సూచించారు. గతపాలన, ఇప్పుడు పాలన బేరీజు వేసుకుని ఏదీ బాగుందని అనిపిస్తే ఆ పార్టీకే ఓటు వేయాలని సూచించారు. అయితే ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు.

### సుమన్ వ్యాఖ్యలతో ఖంగుతిన్న వైసీపీ!

ఏపీ రాజకీయాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పే సుమన్..తరుచూ ఈ మధ్య కాలంలో జగన్ పాలన గురించి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి పొగడ్తలు గుప్పించారు. ఇప్పుడు ఒక్కసారిగా ఆయన యూటర్న్ తీసుకోవడంతో వైసీపీ నేతలు ఖంగుతిన్నారు. అయితే ఇటీవల వైసీపీ అధిష్టానం ఆయన్ను ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆహ్వానించింది. రాజమండ్రి నుంచి వైసీపీ తరపున పోటీచేయాల్సిందిగా కోరింది. అయితే ఇప్పటి వరకు తాను తెలంగాణలోనే ఉండిపోయానని ఇప్పటికిప్పుడు ఏపీలోకి రాలేనన్నారు. మూడు నెలల ముందు వచ్చి పోటీచేయడం సమంజసం కాదని ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు చెప్పారు. అయితే రాజకీయాల్లో తనకు చంద్రబాబే గురువని చెప్పారు. గతంలో తాను తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం కూడా చేసినట్లు గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ−జనసేన గాలి వీస్తోందని ఒకరికొకరు సహకరించుకుంటే గెలుపు ఖాయమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును ప్రజలు వినియోగించుకొనే ముందు ఆలోచించి అటు తరువాత ఓటు వేయాలన్నారు. తమిళ నటుడు విజయ్ పార్టీ పెట్టడాన్ని స్వాగతిస్తున్నానని ఆయన అన్నారు. విజయ్ రాజకీయంగా ఆలోచనతో కూడిన అడుగులు వేస్తున్నారని తెలిపారు. తమిళనాడులో ఆయనకు చాలా పెద్దఎత్తున అభిమానులు ఉన్నారని వారందరి కోరిక మేరకే ఆయన పార్టీ పెట్టినట్లు తెలిపారు.

# మందుబాబులకు అడ్డాగా.. సచివాలయం-1

- సచివాలయం వద్ద తిష్ట వేసి పూటుగా మద్యం సేవించి ఆ మార్గంలో వెళుతున్న వారితో గొడవలకు దిగుతున్న మందుబాబులు
- చీకటి పడితే మందుబాబుల చిందులు.. అర్ధరాత్రి వరకూ న్యూసెన్స్
- యువతులు, మహిళలపై అసభ్యకర కామెంట్లు.. రాత్రయితే రచ్చ రచ్చ.. ఇబ్బందిపడుతున్న జనం
- వారితో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనే భయంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకడుగులి
- గతంలో సచివాలయ ప్రాంగణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆలోచన చేసిన ప్రభుత్వం ఆచరణలో పెట్టాలని విన్నపం..!
- రోజు రోజుకు మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు.. ఇలాగే వదిలేస్తే శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లే ప్రమాదం..!
- మద్యం మత్తులో వాగ్వాదాలు కొట్లాటలు.. నిఘా పెంచాలని ప్రజలు, ప్రయాణికుల వేడుకోలు...!




**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్లు రాత్రయితే మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి.. తిరుపతి జిల్లా కోట పట్టణంలో మందుబాబుల ఆగడాలు మితిమీరుతున్నాయి. రాత్రి వేళల్లో కోట నడిబొడ్డున జనావాసాల మధ్య ఉన్న గ్రామ సచివాలయం−1 ప్రాంగణాన్ని మద్యం సేవించడానికి అడ్డాగా మార్చుకుంటున్నారు. చీకటి పడితే చాలు మందుబాబుల రాద్ధాంతం న్యూ సెన్స్ అంతా ఇంతా కాదు.సచివాలయం గడపల వద్దే కూర్చొని పూటుగా మద్యం సేవిస్తున్నారు. పదుల సంఖ్యలో మందుబాబులు గంటల తరబడి ఇక్కడే తిష్ట వేసి స్వేచ్ఛగా తాగి మత్తులో వాగ్వాదాలకు దిగుతున్నారు. తాగేసిన సీసాలను ఇక్కడే వదిలేస్తున్నారు. ఫలితంగా ఉదయం కార్యాలయాలకు వచ్చిన అధికారులు, సిబ్బందికి మందు సీసాలు, చిప్స్ ప్యాకెట్లు స్వాగతం పలుకుతున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడాన్ని ప్రభుత్వం నిషేధించినప్పటికీ ఇక్కడ మాత్రం మందుబాబులు ఎటువంటి జంకూ బొంకూ లేకుండా చెలరేగిపోతున్నారు. కోట నడిబొడ్డున జనావాసాల మధ్యే సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమీపంలోనే రోడ్డు ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వారితో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందనే భయంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకడుగువేస్తున్నారు. మందు బాబులను ఎలా నివారించాలో తెలియక ఆయా కార్యాలయాలకు చెందిన అధికారులు, సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. కార్యాలయాలకు వచ్చే ప్రజలు సైతం అక్కడి వాతావరణం చూసి విస్తుపోతున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు నిఘా పెంచాల్సిన అవసరం ఉంది.కాగా, గ్రామ, వార్డు సచివాలయాల్లో కంప్యూటర్లు, విలువైన సామాగ్రి, ఫర్నిచర్, ఉండడంతో వాటి రక్షణ నిమిత్తం సచివాలయాల ప్రాంగణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించుకుంది. తిరుపతి జిల్లాలోని కొన్ని సచివాలయాల్లో ఈ ప్రక్రియ మొదలు పెట్టినా.. ఎందుకనో ఆ ఆలోచన ఆచరణలో పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మందుబాబుల ఆగడాలకు చెక్ పెట్టి భద్రత కల్పించాలని ప్రజలు ప్రాధేయపడుతున్నారు.

ప్రజాప్రశ్న
మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# కలెక్టర్ స్పందనకు అర్జీల వెల్లువ









▶▶ జాతరను తలపించిన సబ్ కలెక్టర్ కార్యాలయం

▶▶ గూడూరు ఆర్డీవో కార్యాలయం లో..స్పందన కార్యక్రమం

▶▶ స్పందన లోపాల్గున్న తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి శ

▶▶ తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి శ కు స్వాగతం పలికిన ఆర్డివో కిరణ్ కుమార్, అధికారులు

▶▶ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ నిర్వహించిన స్పందన లో వెల్లువెత్తిన అర్జీలు

▶▶ బాధితుల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ఆర్డివో

▶▶ బాధితులు నుండి సమస్యలు తెలుసుకొన్న జిల్లా కలెక్టర్

▶▶ స్పందన లో ఎక్కువగా భూ సమస్యల పై అర్జీలు

▶▶ భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

▶▶ స్పందనకు విచ్చేసిన వికలాంగుడు మస్తానయ్య అభ్యర్థన మేరకు వెనువెంటనే మూడు చక్రాల సైకిల్ ను అందించిన జిల్లా కలెక్టర్ డా"జి.లక్ష్మీ శ, ఐ.ఏ.ఎస్

▶▶ గూడూరు లో జిల్లా పరిషత్తు హైస్కూల్ లో స్ట్రాంగ్ రూం మరియు పోలింగ్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

▶▶ గూడూరు జిల్లా పరిషత్తు హైస్కూల్ లో డిజిటల్ క్లాస్ బోధనను విద్యార్థులతో కలిసి కూర్చొని విన్న జిల్లా కలెక్టర్

▶▶ జిల్లా కలెక్టర్ గూడూరు పర్యటన విజయవంతం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :**గూడూరు ఆర్డివో కార్యాలయం లో సోమ వారం స్పందన కార్యక్రమం భారీ ఎత్తున ఆర్డివో కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ, ఐ.ఏ.ఎస్ పాల్గున్నారు. జిల్లా కలెక్టర్ రాకను పురస్కరించుకొని గూడూరు ఆర్డివో కిరణ్ కుమార్, తహసీల్దార్ లు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో గూడూరు డివిజన్ పరిధిలోని అన్నీ మండలాల నుండి బాధితులు భారీ ఎత్తిన పాల్గున్నారు.స్పందన కు వచ్చిన బాధితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా షామియానా, టెంట్లు ఏర్పాటు చేసి త్రాగునీ రు సౌకర్యం, మౌళిక వసతులు కల్పించారు. స్పందనకు వచ్చిన బాధితులకు ఉచితంగా అర్జీలు రాసి ఇచ్చే విధంగా ఆర్డివో కిరణ్ కుమార్ అధికారులు, సిబ్బంది నీ నియమించారు. అదేవిధంగా క్యూ లైన్లు ఏర్పాటు చేసి ఎటువంటి సమస్యలు లేకుండా జిల్లా కలెక్టర్ కు నేరుగా అర్జీలు ఇచ్చి వారి సమస్యలు చెప్పుకొనే విధంగా ఏర్పాట్లు చేయడం విశేషం.బాధితుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలు తీసుకోని వారి సమస్యలు ఓపిగ్గా వినీ వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలు అప్పటికి అప్పటికే పరిస్కారం చూపారు. స్పందన లో ఎక్కువగా భూ సమస్యలపై అర్జీ లు రావడంతో జిల్లా కలెక్టర్ భూ సమస్యలు పరిష్కరించాలని ఆర్డివో, తహసీల్దార్ లకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మి శ మాట్లాడుతూ గూడూరు డివిజన్ లో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ వివరాల నమోదులో అధికారులు అలసత్వం వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యా లయంలో డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమం కు ఇన్నీ అర్జీలు రావడం అందులో ఎక్కువగా భూ సమస్యలపై అర్జీలు రావడం జరిగింది అని ఆయన తెలిపారు.భూ సమస్యలను త్వరతగతి న పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం ఆయన చెప్పారు. స్పందన లో వచ్చిన అర్జీలు ఆయా శాఖలకు పంపి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. ఆర్డివో కిరణ్ కుమార్ పరివేక్షణలో స్పందనలో వచ్చిన అర్జీలు మొత్తం ఎన్ని, ఏ ఏ శాఖలకు ఎన్ని అర్జీలు అని విభజన చేసి పరిస్కారం అయినా అర్జీలు వివరాలు అన్నీ కూడ త్వరలోనే తెలియజేస్తాం అని చెప్పారు.డివిజన్ స్థాయిలో స్పందన కార్యక్రమం లో ఎక్కువగా భూ సమస్యలపై అర్జీలు వచ్చాయా నీ తెలిపారు.ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా ప్రజలకు వస్తున్నాయని తెలిపారు. భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడైనా భూ వివరాల నమోదులో అధికారులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు 18సంవత్సరాలు వయసు నిండిన వారు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

▶▶ **దివ్యాంగుడుకు ట్రై సైకిల్ వితరణ**

గూడూరు ఆర్డివో కార్యాలయం లో జరిగిన స్పందన కార్యక్రమం లో వికలాంగుడు మస్తానయ్య మూడు చక్రాల సైకిల్ ను అందించాలని జిల్లా కలెక్టర్ ను కోరడం తో వెంటనే స్పందించి న కలెక్టర్వికలాంగుడు మస్తానయ్య అభ్యర్థన మేరకు వెనువెంటనే మూడు చక్రాల సైకిల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ, ఐ.ఏ.ఎస్ అందజేసి మానవత్వం చాటారు.గూడూరుజిల్లా పరిషత్ హైస్కూల్ లో స్ట్రాంగ్ రూం మరియు పోలి ంగ్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ .గూడూరు పట్టణం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం మరియు పోలింగ్ సెంటర్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ, ఐ.ఏ.ఎస్, ఆర్డివో కిరణ్ కుమార్ తహసీల్దార్ లతో కలిసి తనిఖీ చేశారు.గూడూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో డిజిటల్ క్లాస్ బోధనను విద్యార్థుల తో కలిసి కూర్చొని విన్న జిల్లా కలెక్టర్ గూడూరు పట్టణం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం మరియు పోలింగ్ సెంటర్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆ తరువాత జిల్లా పరిషత్ హైస్కూల్ లో డిజిటల్ క్లాస్ బోధనను విద్యార్థుల తో కలిసి జిల్లా కలెక్టర్ కూర్చొని బోధనలు విన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ కిరణ్ కుమార్, రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి డివిజన్‌లోని అన్ని మండలాల తాసిల్దార్లు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు .

## ఈవీఎంలు రద్దు చేయాలి




▶▶ బ్యాలెట్ పేపర్ అమలు చేయాలి

▶▶ భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక డిమాండ్

▶▶ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

▶▶ పార్టీలకతీతంగా బ్యాలెట్ సాధన సమితి ఏర్పాటు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అంటూ భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక సభ్యులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సమన్వయ కర్త షేక్. జమాలుల్లా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) లపై సందేహాలు ఉన్నాయన్నారు. ఓటరు తీర్పును తారుమారు చేసే పరిస్థితి ఈవీఎంలకు ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎలక్షన్ కమిషన్ ఈవీఎంలను తొలగించి వాటి స్థానంలో పాతపద్ధతిలో బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, షేక్. కాలేషాలు మాట్లాడుతూ బీజేపీ ఈవీఎంల టాంపరింగ్ చేస్తోందని అనేక మంది మేధావులు దేశ వ్యాప్తంగా విమర్శిస్తున్నారని తెలిపారు. న్యాయవాదులు కూడా ఈ విషయమై పెద్ద ఎత్తున ఢిల్లో కేంద్రంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర, వేగూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ ఎంతో అభివృద్ధి సాధించిన ప్రస్తుత హైటెక్ యుగంలో దేనినైనా తారుమారు చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో ఈవీఎంలతో కాకుండా బ్యాలెట్ పేపర్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం ఈవీఎం వద్దు బ్యాలెట్ ముద్దు, రాజ్యాంగాన్ని కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ లక్ష్మీషా కు వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, రైతు సంఘం నాయకులు సీవీఆర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటమడుగు వెంకట సుబ్బరాజు, మాజీ అట్రాసిటీ కమిటీ సభ్యులు అరవ పార్వతయ్య, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎల్వీ సుబ్బయ్య, షేక్. రఫీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో రాజ్యసభ సభ్యులు బిప్లబ్ కుమార్ దేబ్

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :**దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి త్రిపుర రాజ్యసభ సభ్యుడు బిప్లబ్ కుమార్ దేబ్ విచ్చేశారు వారిని ఆలయ ఏ.ఈఓ సతీష్ మల్లి, పిఆర్ఓ నాగభూషణం నాయక్ సంయుక్తంగా స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.



ప్రజాప్రశ్న మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# పరిక్ష కేంద్రాలకు నిరవధికంగా విద్యుత్ అందించాలి



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జరగబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలకు నిరవధికంగా విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ సిబ్బందికి ఎస్ఈ విజయన్ సూచించారు. సోమవారం విద్యుత్ భవన్ లో ఆయన జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఈ. మాట్లాడుతూ జి.ఐ.ఎస్. సర్వే పనులు ఇంకా పూర్తికాలేదని ఇప్పటికే పదే పదే చెప్పానని ఇంకా కొన్ని సెక్షన్స్ పూర్తి చేయలేదని వారు వెంటనే ఈ వారం లోపల పూర్తిచేయాలని తెలిపారు. వరికుంటపాడు, కొండాపురం, జలదంకి, కలిగిరి, రాపురు, ఓజిలి, కావలి రూరల్స్ సెక్షన్స్ వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. జరగబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగబోవు పరీక్షాకేంద్రాలలో నిరవధిక విద్యుత్ ను అందించాలని తెలిపారు. ఎటువంటి ఎల్.సి.లు కూడా తీసుకోవద్దని తెలిపారు. 33 కె.వి.మరియు 11 కె.వి. లైన్లలో పెట్రోలింగ్ పూర్తి చేయాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను గుర్తించి ముందస్తుగా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. డివిజన్ల పరిధిలో విద్యుత్ సరఫరాతో పాటు ఎటువంటి సమస్యలు తలెత్తిన తక్షణమే వాటి పరిష్కారంలో చొరవ చూపడంటూ అధికారులను ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని సూచించారు. వినియోగదాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్ల ను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ వృధాపై దృష్టి సారించి అరికట్టేందుకు చొరవ చూపాలన్నారు. రైతుల విద్యుత్ సమస్యలైనా ట్రాన్స్ఫార్మర్ ఫీజులు మార్చడం, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వంటి వాటికి తక్షణం అధికారులు మరియు సిబ్బంది స్పందించాలన్నారు. ప్రతి ఒక్క సర్వీసు బిల్లింగ్ ఐఆర్డీఏ స్కానింగ్ ద్వారా బిల్లింగ్ జరగాలని అలా బిల్లింగ్ జరిగితే ఖచ్చితమైన రీడింగ్ తో బిల్లు ఇవ్వచ్చని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్ ను బయట బిగించుకోవలసినదిగా కోరుచున్నాను. బిల్లింగ్ స్కానింగ్ చేసి మీకు బిల్లు ఇచ్చినచో ఖచ్చితమైన రీడింగ్ జరిగి మీరు కాల్చుకున్న యూనిట్స్ కే బిల్లు ఇవ్వడం జరుగుతుంది. కావున మీ ఇంటి లోపల కానీ, షాప్ లో కానీ మీటర్ ఉన్న యెడల మీటర్ రీడర్ కు రీడింగ్ తీయడం కష్టంగా ఉంటుందని, ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లు ఇవ్వలేదని, కావున ప్రతి ఒక్కరు మీటర్ ను బయట బిగించుకోవలసినదిగా కోరారు. డి.సి.లిస్ట్ పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డి.సి.లిస్ట్ గడువు లోగా పూర్తి చేసి రెవిన్యూ కార్యాలయానికి పంపని యెడల వారికి షోకాజ్ నోటీస్ లు జారిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని మీరు బాగా పనిచేస్తే వినియోగదారుని దగ్గర మంచి పేరు వస్తుందని, సంస్థ కు మంచిపేరు వస్తుందని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను స్వయంగా రెవిన్యూ కార్యాలయంలో కానీ డిజిటల్ పేమెంట్ (ఎస్పీడిసియల్, ఫోన్ పే, గూగుల్ ప్) ద్వారా కానీ చెల్లించాలని మీరు మా ఉద్యోగస్తుల దగ్గర ఇవ్వకూడదని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రేపు పెద్దాయన... నేదురుమల్లి జయంతి



**వాకాడు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ, నెల్లూరు పెద్దాయన స్వర్గీయ డాక్టర్ నే దురమల్లి జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా వాకాడులోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సేవా క్షేత్రం ఆవరణంలో జన్మదినోత్సవం వేడుకలు, సంస్మరణ సభ జరగనుంది. ఈ వేడుకల్లో పెద్దాయన సతీమణి, మాజీ మంత్రివర్యులు నేదురుమల్లి రాజ్య లక్ష్మమ్మ పాల్గొంటారు. పలువురు ఎన్ జే ఆర్ అభిమానులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమం వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి, వాకాడు గ్రామపంచాయతీ ఉప ప్రథమ పౌరుడు పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి ల పర్యవేక్షణలో జరగనుంది.

# శ్రీసిటీలో మెడికవర్ క్లినిక్ ప్రారంభం..!



తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ వారి నూతన మెడికవర్ క్లినిక్ సోమవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. స్థానిక షాపింగ్ ఆర్కేడ్ లో ఏర్పాటు చేసిన క్లినిక్ ను శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించగా, మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, ఆంకాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ భిందు భార్గవ్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సతీష్ కుమార్, శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ తదితరులు పాల్గొన్నారు.

వారంలో అన్నిరోజులు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు క్లినిక్ పనిచేస్తుందని మెడికవర్ మార్కెటింగ్ హెడ్ సతీష్ కుమార్ ఈ సందర్భంగా వివరించారు. రెగ్యులర్ డ్యూటీ డాక్టర్ తో పాటు రోజుకొకరు వంతున వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఈ క్లినిక్ కు అనుసంధానం చేయబడి అత్యవసర చికిత్సలలో భాగంగా మరింత మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. క్లినిక్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ పరిధిలో ఆరోగ్య వైద్య సదుపాయాలలో భాగంగా మరో క్లినిక్ ప్రారంభం కావడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ఈ ప్రాంతంలో నివాసముంటున్న పరిశ్రమల ఉద్యోగులు ఈ క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మనిర్భరత స్ఫూర్తితో పనిచేసే చోటే అన్ని సామాజిక వసతులు అందుబాటులో వుండేలా ప్రణాళికలు రచిస్తూ తాము ముందుకు సాగుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని నివాస, విద్య, వైద్య, ఇతర సదుపా యాలు అందుబాటులోకి వస్తాయన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.



# నెల్లూరు రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ఏసీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటసుబ్బయ్య

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ (ఈఓ) గా జోల్లు వెంకటసుబ్బయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం ఆయన ఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.. ఈయన గతంలో పెంచలకోన,జొన్నవాడ దేవస్థానాలకు ఈఓ గా పని చేసారు..అనంతరం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం డిప్యూటీ ఈఓ గా పని చేసి శ్రీకాళహస్తి దేవస్థానం డిప్యూటీ ఈఓ గా బదిలీ పై వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తు తాజాగా నెల్లూరు రాజరాజేశ్వరి దేవస్థానం ఈఓ గా బదిలీ అయ్యారు.. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

# నూతన ఎస్సైను కలిసిన వైసీపీ నాయకులు



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నూతన యస్ ఐ రవి బాబును చిల్లమాను చేను గ్రామ పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వై.రామ్ ప్రసాద్ రాజు, వైసీపీ సీనియర్ నాయకులు రామూర్తి రాజులు స్టేషన్లో కలిశారు. శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. పేద ప్రజలకు మేలు చేకూరే విధంగా కృషి చేసి న్యాయం చేయాలని కోరారు.

# కె ఎం ఆర్ గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎన్ డి సి సి బి డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి (కె ఎం ఆర్ ) నెల్లూరు అన్నమయ్య సర్కిల్ గోమతి సెంటర్లో నూతనంగా నిర్మించి, సోమవారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో సూళ్లురుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కలికి మాధవ రెడ్డి,కలికి సుధీప్ రెడ్డి దంపతులకు అభినందనలు తెలియజేశారు.ఎమ్మెల్యే కిలివేటి వెంట ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపిపి అనిల్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ఎమ్మెల్యే సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్,మాజీ ఏ ఎం సి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బైనా మల్లికార్జున్ రెడ్డి, పాదర్తి హరినాధ్ రెడ్డి,వి మునస్వామి నాయుడు, ముత్యాల రెడ్డి,భావన్, గోనుపల్లి గురుమూర్తి, బల్లి కుమార్,వైసిపి కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- అభివృద్ధి ఎవరిదో? విధ్వంసం ఎవరిదో? తేల్చుకుందాం
- బూటకపు ప్రసంగాలు కాదు.. బహిరంగ చర్చకు రావాలి

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినందుకు జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో, ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసని బూటకపు ప్రసంగాలు కాదని, దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ వైకాపా నాయకులకు సవాలు విసిరారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దామని, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా అని స. జగన్ సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెపుతున్నాడని, 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అని అన్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదని, ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందనీ, వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని అన్నారు. జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలేనని, రూ.10 ఇచ్చి రూ.100 దోచేయడమే జగన్ రెడ్డి సంక్షేమమని అన్నారు.సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధమని, టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారని, చంద్రబాబు పేరు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయని, జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకొస్తాయని అన్నారు. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయని అన్నారు.



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది. వందల కోట్లు ఖర్చు చేస్తూ.అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతూ రాపాడు సభ విజయవంతం అయితే జర్నలిస్టులపై దాడులు ఎందుకని , సైకో సీఎం జగన్ మోహన్ రెడ్డి నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు తప్ప సత్యాలు రావనిత్వరలో జరగనున్న ఎన్నికలలో ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు కసితో సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశిం సునీల్ కుమార్ అన్నారు.సిద్ధం సభల్లో జగన్ చెప్పే మా టలన్నీ శుద్ధ అబద్ధాలు అని అన్నారు. ఎవరిది విధ్వంస పాలనో, ఎవరిది అభివృద్ధి పాలనో ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు బూటకపు ప్రసంగా లు కాదని, చర్చించేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. సోమవారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల తో పాటు అన్ని వర్గాలను మోసం చేసి అధికారం చేపట్టిన ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేశారన్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హత వైసీపీ వారికి లేద న్నారు. రాప్తాడులో జరిగిన సిద్ధం సభ విజయవంతం అయి ఉం టేకవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టులపై ప్రెటేషన్తో దాడులు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాలలో ప్రయాణికులను, విద్యార్థులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సులను లాక్కుని బలవంతంగా నురాప్తాడు సభకు తరలించారని ఆయన తెలిపారు. రానున్న ఎ న్నికల్లు నిజమైన పెత్తందారైన ఈ ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని ఐదుకోట్లమంది ప్రజలకు జరిగే యుద్ధమన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను మీరు రద్దు చేశారని, ఎస్సీ, ఎస్టీ బీస, మైనార్టీల సబ్ప్లే నిధులు లక్షల కోట్లు దారి మళ్లించి దోచుక పన్నారని విమర్శించారు. చంద్రబాబునాయుడు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబాప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, 1.50లక్షల ఉపాధ్యాయ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న భీమా, అమరావతి రాజధాని, రూ 16 లక్షల కోట్ల పెట్టుబడులు, పది లక్షల ఉద్యోగాలు, పోలవరం తదితరవి గుర్తుకు వస్తాయన్నారు. అదే జగన్మోహన్రెడ్డి పేరు చెబితే బాబాయ్పై గొడ్డలివేటు, కోడికత్తి శ్రీను, ప్రభుత్వం టెర్ర రిజం, క్విడ్ ప్రోకో, అధిక ధరలు, అధికపన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా లు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకు వస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు అభివృద్ధిని పరిచయం చేసిన చంద్రబాబు నాయుడును మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుని తుప్పు ప ట్టినఫ్యాను రెక్కలు విరగగొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

# నాన్న గెలుపు..అభివృద్ధికి మలుపు...

- ఒక్క అవకాశం... భవిష్యత్తు బంగారు మయం.....!
- రాక్షస పాలనకు స్వస్తి పలుకుదాం...!
- రామ రాజ్యం స్థాపించు కొందాం...
- టీడీపీ యువనేత పులివర్తి వినీల్



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)** మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ యర్రావారిపాళెం మండలం, బోడెవాండ్లపల్లి పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు ఆయనకు గజమాలతో సత్కరించి, హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు.నీతి, నిజాయితీ, నిబద్ధత గల నిస్వార్థ నాయకుడు మా నాన్న పులివర్తి నాని అని అలాంటి వ్యక్తి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయనతోనే అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందని పులివర్తి వినీల్ స్పష్టం చేశారు. అభివృద్ధిలో 30 ఏళ్ళు వెనుకపడిన చంద్రగిరిని గాడిలో పెట్టాలంటే ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని "పులివర్తి నాని"కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు పులివర్తి వినీల్.ఓట మి భయంతో దొడ్డి దారిలో అందలం ఎక్కాలని ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30వేలకు పైగా బోగస్, దొంగ ఓట్లు నమోదయ్యాయని పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాక్షస పాలన సాగిస్తున్న రాక్షస పాలనకు స్వస్తి పలికి రామ రాజ్యం స్థాపించు కొందామని పిలుపునిచ్చారు. మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు అద్భుతమైన ఆదరణ లభిస్తోందని పులివర్తి వినీల్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియకు మరో వారం రోజుల గడువు

- నేటి నుండి 26 ఫిబ్రవరి, 2024 వరకు దరఖాస్తుల స్వీకరణలి
- నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జర్నలిస్టులకు సూచన
- కలెక్టర్ మరియు డిఎంఎసి ఛైర్మన్: డా.జి.లక్ష్మీ శ



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** వివిధ కారణాలతో ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం రోజుల గడువు కేటాయించబడిన నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు డి ఎం ఎ సి ఛైర్మన్ డా.జి. లక్ష్మీ శ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి (19 ఫిబ్రవరి, 2024) నుండి 26 ఫిబ్రవరి, 2024 (సోమవారం) వరకు అర్హులైన జర్నలిస్టుల నుండి వెబ్ సైట్ లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు, ఇప్పటికే 6 జనవరి, 2024 వరకు అంటే నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో తమ వివరాలను నమోదు చేసుకోని వారికి మరియు నమోదు చేసుకున్నప్పటికీ సబ్మిట్ కొట్టని జర్నలిస్టులు ఈ విషయం ను గమనించగలరని తెలిపారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని,సంబంధిత జీవో లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయి ఉంటే వారంతా %షఝఝ.అజూతీ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 26 ఫిబ్రవరి, 2024 వరకు నిర్ణీత గడువులోగా తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# పత్రికా స్వేచ్ఛపై దాడి.. ప్రజాస్వామ్యానికి సమాధి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యానికి సమాధి కట్టడమేనని గూడూరు లోని పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాజర్నలిస్టులు అన్నారు. రాప్తాడు లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గూడూరు పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు నిరసన ప్రదర్శన నిర్వహించారు అనంతరం కలెక్టర్ వినతిపత్రం అందజేశారు గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు నిరసన ప్రదర్శన నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు వీరికి టిఎన్ఎస్ఎఫ్ ,బిజెపి, బీజేవైఎం, సిపిఐ, సిఐటియు జనసేన నాయకులు మద్దతు తెలియజేశారు కలెక్టర్ లక్ష్మి శ కు వినతి పత్రం అందజేశారు విలేకరులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకు వస్తున్న విలేకరులపై దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరల ఇటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వం నియంత్రించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విలేకరులు పలు పార్టీల ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# పదవికి రాజీనామాచేసి రా.. తాడోపేడో తేల్చుకుందాం



**గూడూరు ప్రతినిధి(ప్రశ్న న్యూస్) :** గూడూరు కి మీలాంటి వాళ్ళు వస్తూ ఉంటారు పోతూ ఉంటారని నేను పక్కా లోకల్ అని మీలాంటి వాళ్లను గూడూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పదవికి రాజీనామాచేసి రా.తాడోపేడో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం అంటూ ప్రజా క్షేత్రంలో ఎవరికి ఎంత మేర ఆదరణ ఉందో ఇకనుంచి తేల్చుకుందాం దమ్ముంటే రావాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి పాశం సునీల్ కుమార్ సవాల్ విసిరారు స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసపూరిత చర్యలతో ఎన్నికలు జరిపి తద్వారా ఏకగ్రీవం అయిన నీ ఎమ్మెల్సీ పదవికి రాజీనామ చేసి రా.. ప్రజాక్షేత్రం లో తేల్చుకుందామంటూ మాజీ శాసన సభ్యులు, గూడూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ సవాల్ విసిరారు. సోమవారం గూడూరు. రూరల్ మండలంలోని కందలి పంచా యతీ పరిధిలోగల చెమిర్తి గ్రామంలో మండల నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని ఆ గ్రామ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ టీడీపీ అభ్యర్థి



డాక్టర్ పాశం సునీల్ కుమార్కు గ్రామంలోని నాయకులు, మహిళలు, అభిమానులు పూల వర్షం కురిపించి గజమాలలతో, శాలువాలతో సత్కరించారు. తమ ముంగిటకు వచ్చిన ప్రజా నాయకుడికి మహిళలు కర్పూర హారతులు పట్టారు. తమ నాయకుడి మీద గుండెల్లో దాచు కున్న అభిమా నాన్ని చాటుకున్నారు. అనంతరం పాశం సునీల్ కుమార్ టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను మహిళలకు వివరి స్తూ యువతకు జరిగే మేలు గుర్తించి తెలియజేస్తూ కార్యక్రమాన్ని కొనసాగిం చారు. పాశం సునీల్ కుమార్ మాట్లా డుతూ ఆదివారం జరిగిన వైఎస్సార్సీపీ సమావేశంలో ఓ నేత ఛాలెంజ్లు చేస్తున్నానని మాట్లాడారని ఆ ఛాలెంజ్లను తాను స్వీకరిస్తున్నానని ఆయన కూడా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామచేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఎవరు



ఏమిటో తేల్చుకుందామన్నారు. మీరు లోకల్ కాదు కాబట్టీ మేము పెట్టిన భారీ సభలు మీకు తెలియకపోవచ్చు నని పక్కవారిని కనుక్కుంటే తెలుస్తుం దన్నారు. గూడూరులోనే పుట్టానని .. గూడూరులోనే పెరిగానని గెలిచినా, ఓడినా గూడూరులోనే ఉంటానని ప్రజల మధ్యనే తిరుగుతానన్నారు. మీకున్న పదవి ఏ ఎంపీటీసీ అయినా, జెడ్పీటీసీ అయినా ఓటు వేసి గెలిపించా రా అని ప్రశ్నించారు. గూడూరు ప్రజలు లోకల్ కేపట్టం కడుతారని నాన్ లోకల్ ను సహించరని తెలియజేశారు. నాలు గేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని నియోజకవర్గంలో ఏ పల్లెనడిగినా, ఏ వార్డు నడిగినా చంద్ర న్న చేసిన అభివృద్ధి మాత్రమే కనబడు తోందని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మరోమారు ముఖ్యమంత్రి చేసుకుని అభివృద్ధికి అవ కాశాలు కల్పిస్తారని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి నెలబల్లి భాస్కరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, పార్లమెంట్ రైతు కార్యదర్శి రాఘ వరెడ్డి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టాం శ్రావణిరెడ్డి, మాజీ సర్పంచ్లు వెంకటే శ్వర్లురాజు, మనుబోలు కృష్ణయ్య, బత్తల శ్రీనివాసులురెడ్డి, తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మీ ఇంటిబిడ్డగా వస్తున్నా...



### పాశం సునీల్ కుమార్ ను మరోసారి ఆశీర్వదించండి మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి

**గూడూరు ప్రతినిది :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న 'మీ బిడ్డ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించి గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని అవినీతి పాలనకు అంతమొందించాలని మాజీ ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి ప్రజలకు పిలుపునిచ్చారు.గతంలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్



కుమార్ గూడూరు పట్టణాన్ని, గూడూరు నియోజకవర్గని ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఎల్లప్పుడూ గూడూరు లౌనే నివాసం ఉంటూ, మీ ఇంటి బిడ్డగా ఏ సమస్య వచ్చినా వెంటే ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె



పేర్కొన్నారు. ఆయన కుమద్దతుగా నలిచి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.గూడూరు పట్టణంలోని 9వ వార్డు పరిధిలో గల గమళ్లపాళెం నందు బాబుషూరిటీ .. భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా పాశం సంధ్యారాణి పర్యటించారు. తమ వార్డుకు విచ్చేసిన తమ అభిమాన నేత సతీమణి పాశం సంధ్యారాణికి స్థానిక నాయకులు, మహిళలు పూలబాట వేసి గజపూలమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ఇంటి ముంగిటకు వచ్చిన ప్రజా నాయకులు సతీమణి సంధ్యారాణికి మహిళలు కర్పూర హారతులు పట్టి తమ ఓటు సునీలన్నకే అంటూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లిన పాశం సంధ్యారాణి తెలుగుదేశంపార్టీ విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశంపార్టీకి అండగా ఉంటే రానున్న – రోజుల్లో మహిళలు మహారాణులు కానున్నారని ఆమె తెలియజేశారు. గూడూరు పట్టణంలో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసి మునుపెన్నడు జరగని అభివృద్ధిని గత ప్రభుత్వంలో పాశం సునీల్ కుమార్ చేశారని అభివృద్ధిని చేసే నాయకుడిని ఆధరించాలని ఆమె కోరారు. మీ మధ్యనే ఉంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ రేయింభవళ్లు మీ కోసమే పరితపించే పాశం సునీల్ కుమార్కు ఈ ఎన్నికల్లో అండగా నిలిచి ఆధరించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, శివకుమార్, రావుల శివప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాశం సంధ్యారాణి వెంట రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి గోను శివకుమార్, వాటంబేటి శివకుమార్, అబ్దుల్ రహీం, మహిళా నాయకురాలు మట్టం శ్రావణిరెడ్డి, గుండాల భారతి, తాళ్ల సుబ్బమ్మ, కోడిపత్తి కల్పన, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

